అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 209. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.07.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## సీబీఐ కోర్టు తీర్పుపై స్పందించిన ఎమ్మెల్యే సబిత

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు తనకు న్యాయ వ్యవస్థలపై మరోసారి సంపూర్ణమైన నమ్మకం కలిగిందని చెప్పారు. గత 12 ఏండ్లపాటు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానని ఆవేదన చెందారు. నేను ఏ తప్పు చేయకపోయినా కోర్టు మెట్లెక్కాల్సి వచ్చిందని తెలిపారు. కేసుల నెపంతో తనను రాజకీయంగా అణచివేయాలనుకున్నారు. అవినీతి చేశానని, జైలుకు పోతానని నన్ను తీవ్రంగా హేళన చేశారని అన్నారు. ఈ సందర్భంగా న్యాయ వ్యవస్థకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## జూన్ 8,9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ

హైదరాబాద్, మే 6అమృత్ తెలంగాణ: వచ్చేనెల 8,9 తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ జరగనున్నది. మృగశిర కార్తె రోజు ఆస్తమా బాధితులకు ఆయుర్వేద పద్ధతిలో బత్తిని కుటుంబం తరతరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వేలాదిమంది ఈ ప్రసాదాన్ని తీసుకునేందుకు భారీగా తరలివస్తుంటారు. ఈ సందర్భంగా మంగళవారం బత్తిని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఈసారి సుమారు 5నుంచి 6 లక్షలమంది చేప ప్రసాదం తీసుకుంటారని అంచనా వేసినట్టు తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. చేప ప్రసాదం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున వస్తారని తెలిపారు. ఇది ఒక సంప్రదాయంగా వస్తున్న చికిత్సా పద్ధతి అని అన్నారు. ఈ ప్రసాదం తీసుకునే వ్యక్తులు కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుందని చెప్పారు.

# అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా

శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ : అమృత్ తెలంగాణ: అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా ఝూళిపిస్తోంది. అక్రమ కట్టడాలను పూర్తిగా నేలమట్టం చేస్తోంది. తాజాగా మంగళవారం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో హైడ్రా అధికారులు అక్రమ కట్టడాలను కూల్చి వేయించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ నిర్మాణంపై మొదటి నుంచి కూడా వివాదం కొనసాగుతోంది. గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 124, 127లో ఫర్టిలైజర్ కార్పొరేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పేరుతో సుమారు 20 ఎకరాల్లో ప్లాట్లు చేసి అమ్మగా.. వాటిలో 162 మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. సంధ్యా కన్వెన్షన్ అక్రమంగా వీరి ప్లాట్‌లను కబ్జా చేసి రోడ్లు వేసి, భారీ నిర్మాణాలు చేపట్టింది. ఫుడ్ కోర్టులు, మినీ హాల్, భారీ షెడ్‌లు నిర్మించింది. మూడు అంతస్థుల నిర్మాణాలు చేపట్టారు. సొసైటీ స్థలంతో పాటు పక్కనున్న స్థలం కూడా కబ్జా చేశారని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఒకసారి కూల్చివేశారు. అయినా ఈ కబ్జా పర్వం కొనసాగింది. వీటిపై సొసైటీ వారు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి మంగళవారం ఉదయం నుంచి పెద్ద, పెద్ద మూడు హిటాచ్‌లతో కూల్చివేతలు చేపట్టారు. ఉదయమే నుంచే భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు.



రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ఇందిరాగాంధీ సొసైటీలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. గతంలో ఇందిరాగాంధీ సొసైటీలో రోడ్డును ఆక్రమించి ఒక వ్యక్తి భారీ షెడ్ల నిర్మాణం చేపట్టాడు. ఇటీవల సొసైటీ సభ్యులు ఈ విషయం హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఆ షెడ్లను తొలగించాలని యజమానికి నోటీసులు అందజేశారు. అయినా యజమాని తొలగించకపోవడంతో మంగళవారం భారీ పోలీసు బందోబస్తు మధ్య ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమాని హైడ్రాధికారులతో ఘర్షణకు దిగారు. అక్కడే ఉన్న పోలీసులు యజమానిని అక్కడి నుంచి పంపించారు. పూర్తిగా రోడ్డుపై నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. అలాగే, గగన్‌పహాడ్‌లోనూ అనుమతులు లేకుండా నిర్మించిన పలు షెడ్లను అధికారులు కూల్చివేయించారు.

# కాడి కింద పడేసిన సీఎం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అధికారం కోసం ఎన్నికలకు ముందు అడ్డగోలుగా హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక కాడి కింద పడేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. మంగళ వారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్య మంత్రి మాటలు తెలంగాణ భవిష్యత్తు కు శాపంగా మారుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీల అమలు కోసం అడిగితే సీఎం తప్పిం చుకుతిరుగు తున్నారని తెలిపారు. ఉద్యోగులను అవమానిస్తున్నారని తప్పు పట్టారు. ఒకవైపు దివాలా మాటలు మాట్లాడుతూ మరో వైపు తెలంగాణ రైజింగ్ అంటూ గొప్పలు చెప్పుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ను, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరిస్తాం కానీ, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినేలా మాట్లాడితే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని ఎన్నికల వేళ కేసీఆర్ చెప్పిన మాటలు ప్రస్తుతం అక్షరసత్యాలయ్యాయని తెలిపారు. రేవంత్ రెడ్డి అసమర్థ, దక్షత లేని ముఖ్యమంత్రి అని సోమవారం ఆయన చేసిన వ్యాఖ్యలతో తేలిపోయిందన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగుల త్యాగాలపై ఎన్నో మాటలు మాట్లాడిన సీఎం, ఇప్పుడు వారిని అవమానిస్తున్నారని వాపోయారు. ఉద్యోగులకు, ప్రజలకు మధ్య చిచ్చుపెట్టేలా రేవంత్ రెడ్డి మాట్లాడటం దారుణమన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన అంశాలనే ఉద్యోగులు అడుగుతున్నారని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేవా? అని ఆయన ప్రశ్నించారు.

కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఉన్న విద్యుత్, తాగునీరు ఇప్పుడెందుకు రావడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆదాయం పెరిగిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతిలో పెడితే, మొదట శ్వేతపత్రం విడుదల చేసి బీఆర్ఎస్ రూ.6 లక్షల కోట్ల అప్పులు చేసిందంటూ దుష్ప్రచారం చేశారని విమర్శించారు. మళ్లీ ఇప్పుడేమో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8.50 లక్షల కోట్ల అప్పు చేసిందంటున్నారని తప్పుపట్టారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌ను




నడుపుతున్నారా? లేదా సర్కస్‌ను నడుపుతున్నారా? అని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రానికి రూపాయి కూడా ఆదాయం పెంచలేకపోయిందని విమర్శించారు. నెలకు రూ.2 వేల కోట్ల అప్పులు మాత్రమే చెల్లిస్తోందని స్పష్టం చేశారు. మరో పదేండ్లలో ఏడాదికి రూ.2.67 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అప్పుల్లో తెలంగాణ 28వ స్థానంలో ఉందని పార్లమెంటులో కేంద్రమే చెప్పిందని గుర్తుచేశారు. గడిచిన పదేండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని తెలిపారు. ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌కు రాష్ట్రాన్ని అప్పగించే నాటికి ఈ అంశంలో రాష్ట్రం 12వ స్థానంలో ఉందని చెప్పారు. రేవంత్ సర్కార్ వచ్చాక బంగారు తెలంగాణను అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు.

రాష్ట్రం దివాళా తీసిందని ఎవరన్నా బజారున పడతారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.170 కోట్ల లంచం ఇచ్చి..ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకునే దుస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరని అంటున్నారనీ, 43 సార్లు ఢిల్లీకి వెళ్లి రూ.43 కూడా తీసుకురాలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ ట్రిప్ ఫోటోలన్నీ బయటపెడతామని హెచ్చరించారు. ప్రజలకు పనికొచ్చే ఒక్క మంచి పని చేయని సీఎం. రాష్ట్రం దివాలా తీసిందని దివానా మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆదాయం ఎలా పెరుగుతోంది? అని ప్రశ్నించారు. రూ.వేల కోట్లతో ఫార్మా కంపెనీ పేరుతో లగచర్ల భూములు లాక్కున్నారనీ, ముఖ్యమంత్రి వియ్యంకుని అప్పులన్నీ రైట్ ఆఫ్ అయ్యాయని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ మూడింతలు పెరిగిందనీ, 2 వేల ఎకరాలు కొన్నారని ఆరోపించారు.

సీఎం రేవంత్ రెడ్డి 17 నెలల పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హెలికాప్టర్ల కోసం మంత్రులు ఘర్షణ పడుతుంటే, ఉద్యోగులవి గొంతెమ్మ కోరికలంటూ సీఎం అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం దుర్మార్గపు ఆలోచనను ఉద్యోగ సంఘాలు అర్థం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి సచివాలయం ముందు తన దుశ్శాసన పర్వాన్ని ఆవిష్కరించారని తప్పుపట్టారు. పెట్రోల్ ధరను రూ.200 చేస్తాననడం వంటి అడ్డగోలు మాటలు మానుకొని సంపద పెంచే ఆలోచన చేయాలని సీఎంకు సూచించారు.

పాలన చేతగాని రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరిపాలన అంటే బజారు భాష మాట్లాడినంత ఈజీ కాదని హితవు పలికారు. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు పైసల్లేవ్ కానీ, అందాల పోటీలు నిర్వహించేందుకు పైసలున్నాయా? అని ప్రశ్నించారు. పరిపాలన చేతగాక పోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలా కాదని తెలంగాణ రాష్ట్రాన్ని తిడతాం, కేసీఆర్‌ను దూషిస్తామంటే ఊరుకోబోమనీ, నాలుక చీరేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండలిలో బీఆర్ఎస్ పక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, సునీతా లక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి దక్కిన గౌరవం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ రాష్ట్రానికి దక్కిన గౌరవమనీ, ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప వేడుకకు అందరూ సహకరించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఈ వేడుకలు ప్రపంచ ఐక్యతకు చిహ్నమని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ అనేది అందం, ప్రతిభకు సంబంధించిన వేడుక మాత్రమే కాదనీ, మహిళా సాధికారిత, వైవిధ్యానికి సంకేతమని అన్నారు. తెలంగాణ టూరిజాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు ఈ కార్యక్రమం ఒక గొప్ప అవకాశమని తెలిపారు. ఇక్కడి ప్రత్యేకమైన వంటకాలు, శక్తివంతమైన కళారూపాలకు ఆధునికతను మిళితం చేసి తెలంగాణ గొప్పతనాన్ని ప్రదర్శించడం గర్వకారణమని చెప్పారు. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను ఆవిష్కరించడానికి చేస్తున్న ప్రయత్నానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ పోటీలకు వచ్చే అతిథులకు ఎలాంటి లోటు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ వేడుకలు తెలంగాణ టూరిజానికి గొప్ప ప్రేరణ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సామాన్యులకు సైతం ఎంట్రీ: జయేశ్ రంజన్

మిస్ వరల్డ్ పోటీలు కేవలం ధనవంతులు, వీవీఐపీలకు మాత్రమే అనే అభిప్రాయం లేకుండా సామాన్యులకు సైతం అవకాశం కల్పిస్తున్నట్టు పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, వంటకాలు, పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకొనేందుకు ఇదో మంచి అవకాశమనీ, అందరం కలిసి ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. పోటీలను తిలకించాలనే ఆసక్తి ఉన్నవారు పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్‌పర్సన్ జూలియోమోర్లీ, ప్రముఖ సినీ నటులు సోనుసుద్, మిస్ వరల్డ్ ప్రతినిధి స్టీవ్ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ గొప్ప అనుభూతి: నందిని గుప్తా

తెలంగాణ గుర్తొచ్చిన ప్రతీసారి గొప్ప అనుభూతి కలుగుతుందని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పగా ఉంటాయని కొనియాడారు. చారిత్రక సంపదలైన చార్మినార్, ఛౌహముల్లా ప్యాలెస్, చుడిబజార్, పోచంపల్లి తదితర అనేక ప్రాంతాలు అద్భుతంగా ఉంటాయని పేర్కొన్నారు. హైదరాబాదీ బిర్యానీ నుంచి ఇరానీ చారు వరకు అన్ని తనకెంతో ఇష్టమని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రమైనా దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ మెడికల్, ఐటీ రంగానికి ఐకానిక్‌గా నిలుస్తోందని చెప్పారు. ఇక్కడి ప్రజల దక్కన్ లాంగ్వేజ్ అపూరూపమని పేర్కొన్నారు. తెలంగాణకు తప్పక రండంటూ ఆమె ఆద్యంతం రాష్ట్ర గొప్పతనాన్ని కొనియాడారు.

స్వాగత ఏర్పాట్లను పర్యవేక్షించిన జూపల్లి : శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయాన్ని మంగళవారం సందర్శించిన మంత్రి జూపల్లి మిస్ వరల్డ్ పోటీలకు వచ్చే వారికి స్వాగత సత్కారాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. అతిథులకు విమానాశ్రయంలో తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానం పలకాలనీ అధికారులను ఆదేశించారు. జీఎంఆర్ ప్యాసెంజర్ ఎక్స్పీరియన్స్, పర్యాటక శాఖ, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, సీఐఎస్ఎఫ్ అధికారులతో సమావేశ మయ్యారు. విమానాశ్రయాన్ని సుందరంగా అలంకరించాలని సూచించారు.

# యాభై ఏండ్లకు తగ్గట్టుగా అలైన్‌మెంట్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాబోయే యాభై ఏండ్ల అవసరాలకు తగ్గట్టుగా రాష్ట్రంలో ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఇతర రహదారుల నిర్మాణం, వాటికి సంబంధించిన జంక్షన్లు, అనుసంధానం ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ (సౌత్), రేడియల్ రోడ్లు, ఇతర రహదారుల నిర్మాణంపై హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ (సౌత్)కు సంబంధించిన అలైన్‌మెంట్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని హెచ్చరించారు. శాటిలైట్ టౌన్‌షిప్‌లు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని సీఎం అన్నారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్‌ను నిర్మించాలనీ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగల్స్ లేకుండా దాటేలా చూడాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్.. నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన



రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలని సూచించారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. కాగా, ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామని చెప్పారు. కారుణ్య నియామకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.

# నేడు హైదరాబాద్‌లో ఐదుచోట్ల మాక్‌డ్రిల్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో సైతం బుధవారం మాక్‌డ్రిల్(సివిల్ అభియాన్)ను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసిందనీ, మొత్తం ఐదు చోట్ల నిర్వహించనున్నామని సీనియర్ ఐపీఎస్ అధికారి అర్వింద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యంత ప్రాధాన్యత గల జాబితాలో ఉన్న హైదరాబాద్‌లోని సికింద్రాబాద్, గోల్కొండ, కంటోన్మెంట్, కంచన్‌బాగ్, నాచారంలలో ఈ మాక్‌డ్రిల్ సాగుతుందని పేర్కొన్నారు. దీనికి సివిల్ డిఫెన్స్ డైరెక్టర్, రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డి పర్యవేక్షణాధికారిగా ఉంటారని తెలిపారు. పోలీసు, ఫైర్ సర్వీస్, ఎన్డీఆర్ఎఫ్, డీఎమ్, ఈ మాక్‌డ్రిల్‌లను నిర్వహిస్తాయని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 4:30 వరకు ఈ డ్రిల్ సాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలెవ్వరూ భయబ్రాంతులకు గురికావొద్దనీ, మాక్‌డ్రిల్‌కు సహకరించాలని కోరారు. పెహల్గాంలో ఉగ్రవాద మూకల ఘటన తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే.

ఉగ్రవాదుల సెల్టర్ జోన్‌గా మారిన



పాకిస్తాన్‌పై ఇప్పటికే సింధూజలాల నిలిపివేత మొదలుకుని పలు ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం విధించిన విషయం విదితమే. రెండు దేశాల మధ్య యుద్ధం సంభవిస్తే అందుకు తగిన విధంగా ప్రజలను కూడా సన్నద్ధం చేసే ప్రక్రియకు కేంద్రం పూనుకున్నది. 1971లో పాక్‌తో యుద్ధం జరిగిన సమయంలో సివిల్ డిఫెన్స్ విభాగాలను అన్ని రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేసి ఎయిర్‌రైడింగ్ జరిపి ప్రజలు తమను తాము కాపాడుకునేలా కేంద్రం మాక్‌డ్రిల్ చేపట్టింది. ఇన్నేండ్ల తర్వాత మళ్లీ మాక్‌డ్రిల్ ప్రయోగాన్ని చేపట్టనున్నది. బుధవారం సాయంత్రం 4 గంటలకు యుద్ధ సమయంలోనే మాదిరిగానే సైరన్ మోగించి మాక్ డ్రిల్ చేపడుతారు.

మాక్‌డ్రిల్ కార్యక్రమాలు.. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఇండిస్ట్రియల్ సైరన్లు, పోలీసు మైకులు(చౌరస్తాల వద్ద) సరిగ్గా 4 గంటలకు వినిపిస్తారు.

నగరంలో ఒకేసారి రెండు నిమిషాల పాటు పోలీస్, ఫైర్, మెడికల్ సైరన్లు మోగుతాయి.

సైరన్ విన్న వెంటనే వేగంగా, శాంతంగా స్పందించాలి

తక్షణం ఆశ్రయం పొందడం కోసం బహిరంగ ప్రదేశాల నుంచి తప్పించుకుని షెల్టర్‌లోకి వెళ్లాలి.

పుకార్లను పట్టించుకోకుండా అధికారుల సూచనలను మాత్రమే అనుసరించాలి

ఇండ్లలో గ్యాస్, ఎలక్ట్రికల్ పరికరాలు ఆఫ్ చేయాలి.

ప్రమాదం తీరినట్టు అధికారులు ప్రకటించే దాకా ఆశ్రయంలోనే ఉండాలి.

దగ్గర్లో ఆశ్రయం లేకపోతే తక్కువ ప్రదేశంలో నక్కి తలను కప్పుకోవాలి. తగినరీతిలో రక్షణ పొందేందుకు ప్రయత్నించాలి.

# 27 ఆటోలు దొంగిలించిన అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.



ఆటోల ఇంజన్ నంబర్, చస్సిస్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్లు తీసివేసి నఖిలీ నంబర్లు బిగించి అమ్మడానికి యత్నించిన దొంగల ముఠా అరెస్ట్.

ఐదుగురు ఆటో దొంగల ముఠా సభ్యుల అరెస్ట్, ఇద్దరు పరారి.

27 లక్షల విలువ చేసే 27 ఆటోలు మరియు (05) సెల్ ఫోన్ లు స్వాధీనం.

ఏడుగురు మరియు ఇతరులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.

పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారులను పట్టుకోవడానికి జిల్లా SP ఆదేశాల మేరకు, TownDSP అద్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు

ఆటో నంబర్లు, ఇంజన్ నెంబర్లు, చేసేస్ నెంబర్లు మార్పు చేసి ఆటోల విక్రయానికి పన్నాగం.

ప్రజలు ఆటోలు కొనుగోలు చేసే ముందు సరైన జాగ్రత్తలు పాటించాలని సూచన.

పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

నిందితుల వివరాలు.

A-1 Yousuf R/o Jaipoor now at KRK Colony (2)(పరారీ)

A-2. Sayyad R/o Jainoor (పరారీ)

A-3. Sharuk Pathan s/o Anees pathan, age: 30 yrs, Occ: Tractor Driver, R/o Ranadivenagar, Adilabad.

A-4. Althaf khan s/o Mohammad Khan, age: 25 yrs Occ: Mason, R/o Ranadivenagar, Adilabad.

A-5. Shaik Qayyum s/o Kamaal, age: 38 yrs, Occ: Agriculture, R/o Nagalkonda Village, Narnoor Mandal.

A-6. Afsar Baig s/o Musthafa Baig, age: 30 yrs, Occ: Auto Driver, R/o Nagalkonda Village, Narnoor Mandal.

A-7. Asad Khan s/o Saadath Khan, age: 24 Yrs, Occ: Mason, R/o Gondvarusa, Mahur (Tq) Nanded Dist. Maharastra State..

Cr.No.134/2025, U/s: 303 (2), 318 (4) BNS of PS Adilabad Rural:

రాంపూర్ బైపాస్ వద్ద A3 to A7 ల అరెస్ట్

వివరాలలో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహించి సమయంలో నిందితుడు A3 షారుక్ పఠాన్ ఆదిలాబాద్ నందు దొంగలించ బడిన ఆటో (TS 01 UA 0832) తో అనుమానస్పదంగా పట్టుబడ్డాడని అతనిని విచారించగా ఏడుగురు ముఠా సభ్యులు అందరూ కలిసి హైదరాబాద్ ఆదిలాబాద్ నందు ఆటోలను దొంగలించి వాటి వాహన నంబర్లు ఇంజన్ నంబర్లు చేసిన నంబర్లు మార్చి వాటి స్థానంలో కొత్త నఖిలీ నంబర్లు ముద్రించి అమ్మడానికి సిద్ధంగా ఉన్న సమయంలో జిల్లా పోలీసులు వారిని పట్టుకొని కేసును చేదించారని తెలిపారు. A3 షారుక్పఠాన్ ను విచారించిన సందర్భంలో నిందితుడు A4 అల్తాఫ్ ఖాన్ వద్దకు తీసుకువెళ్లగా అక్కడ A5 షేక్ ఖయ్యూం మరియు 15 ఆటోలు వీరిద్దరి వద్ద లభ్యమయ్యాయని తెలియజేశారు. తదుపరి వీరందరూ A6 అప్సర్ బేగ్ మరియు A7 అసద్ ఖాన్ ఇంటి వద్దకు తీసుకు వెళ్ళగా వారి వద్ద 11 ఆటోలు లభ్యమయ్యాయని తెలియజేశారు. వీరిపై హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 6 కేసులు నమోదు అయి ఉన్నాయని తెలిపారు. ఈ ఐదుగురు ప్రధాన నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్న A1 యూసఫ్ మరియు A2 సయ్యద్ ల పథకం ప్రకారం ఆటోలను హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో దొంగలించి వాటిని ఇక్కడికి తీసుకువచ్చి అమ్మడానికి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రధాన నిందితులను పట్టుకోవడంలో జిల్లాలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి త్వరలో వారిని పట్టుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, దొంగలను పట్టుకోవడంలో జిల్లా పోలీసు యంత్రాంగం ముందు ఉంటుందని జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పిస్తుందని తెలిపారు. మొత్తం వీరందరి వద్ద 27 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వీటి విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు 27 లక్షల వరకు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ కే ఫణిందర్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై ముజాహిద్ మరియు CCS సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫణిధర్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై సయ్యద్ ముజాహిద్, రూరల్ పోలీసు మరియు సిసిఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ఆటోల పలు Registration నంబర్లు.

1) TS 32 T 4233
2) TS01UC 0278
3) TS34TA7252
4) ౨S05UA1802
5) TS01UA0832
6) TS01UA4368
7) ౨S01UA6807
8) TS16UA1615
9) TS01UB0730
10) MH26AC2669
11) TS15UA6047
12) TS01UA0884
13) TS01UA3391
14) TS15UA6047
15) TS19T 4390
16) ౨S 34 TA 7252

ఇంకా ఇతర బండ్ల నంబర్లు తెలియాల్సి ఉంది.

ప్రజలకు సూచన: ఎవరైనా పాత వాహనాలను అమ్మడానికి వచ్చినపుడు ఆ వాహనం యొక్క ఒరిజినల్ RC ని చూసి దానిలో ఉన్న RC నంబరు, చస్సిస్ నంబరు, ఇంజిన్ నంబరు లను సరిచూసుకొని అమ్మేవారు వాహన యజమాని అని దృవీకరించుకున్న తర్వాత మాత్రమే వాహనాలు కొనాలి. వాహనాల ఒరిజినల్ పేపర్స్ లేకుండా కొనకూడదు. దొంగిలించిన వాహనాలను కొంటి, కొన్నవారు ఆర్థికంగా నష్టపోవడం తో పాటు క్రిమినల్ కేసులు ఎదురుకోవలిసిరావచ్చు. అని ఆదిలాబాద్ జిల్లా SP శ్రీ. అఖిల్ మహాజన్ IPS గారు పత్రిక ముఖంగా తెలియజేసినారు.

# పెళ్లికి హాజరైన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నూతన పెళ్లి జంటను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ మండలం బుగ్గారం గ్రామపంచాయతి మాజీ సర్పంచ్ ఆడే వంసత్ రావ్ కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారితో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్

నాయకులు నలిమెల నవీన్ రెడ్డి,సామాన్ పెళ్ళి శేఖర్,కుర్ర నరేష్, బొడ్డు నవీన్ తదితరులు పాల్గొన్నారు

# చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్




అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ : మోటార్ సైకిల్ పై వెళ్తున్న దంపతులను అడ్డగించి, బాదితుని మెడలోని బంగారు చైన్ ను మరియు బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఘటన మంగళవారం నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శ్రీ అవినాష్ కుమార్ IPS బైంసా ASP, I/c SDPO నిర్మల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఏప్రిల్ 30వ తేదీన రాత్రి ఇద్దరు దంపతులు మోటార్ సైకిల్ పై నిర్మల్ నుంచి వెంగ్వాపేట కు వెళ్తున్న క్రమంలో, కావేరి కుటీర్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారి మోటార్ సైకిల్ ను అడ్డగించి, బాదితుని మెడలోని బంగారు చైన్ ను మరియు బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించి, వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. దీంతో బాధితు ని ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న నిర్మల్ రూరల్ పోలీసులు చైన్ స్నాచింగ్ దొంగల కోసం విస్తృతంగా గాలించారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మంజులాపూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానస్పదంగా వచ్చుచున్న ఇద్దరు వ్యక్తులు అక్కడి పోలీసులని చూసి పారి పోయే ప్రయత్నం చేయగా వారిని పోలీసులు పట్టుకొని విచారించగ వారు 1. నాందేడ్ జిల్లా సోనారి తాలూకా, పొన్నాలకు చెందిన పర్భాజీ బాలాజీ రేల్వాడ్ వయస్సు: 29 సం , మరియు 2. తల్వేద గ్రామానికి చెందిన అలిశెట్టి శ్రీనివాస్ వయస్సు: 39 సం అని తెలిసింది, పూర్తి విచారణ లో ఫిర్యాది మెడలోని బంగారు చైన్ ఇంకా మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు చోరీ చేసింది తామేనని నిందితులిద్దరూ అంగీకరించారు. వారి వద్ద నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడు, ఒక తులం బంగారు గొలుసును స్వాధీనం చేసుకొన్నారు, ఆ ఇద్దరినీ రిమాండ్ కు తరలిచడం జరుగుతుంది అని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ సంతోష్, సత్యనారాయణ లను నిర్మల్ ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని నిర్మల్ పోలీసులు తెలిపారు. ఈ సమావేశం లో నిర్మల్ రూరల్ CI శ్రీ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్ SI G.లింబద్రి మరియు సిబ్బంది లు పాల్గొన్నారు. ఈ కేసులో త్వరగా స్పందించి నిందితుల్ని పట్టుకోవటం లో ప్రతిభ చూపిన రూరల్ CI శ్రీ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్ SI G.లింబద్రి మరియు సిబ్బంది నీ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అభినందించారు.

# యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్స్-హై స్కూల్స్ జిల్లా లో నిర్వహణ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు..





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా వేసవి శిబిరం ఏర్పాటుకు వ్యక్తిత్వ వికాసానికి ఒక అవకాశం. తదితర వేసవి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని ఇది వారికి ఎలాంటి ఒత్తిడి లేకుండా ఇంటరాక్ట్ అవ్వడానికి, ఆత్మపరిశీలన చేసుకోవడానికి, నేర్చుకోవడానికి మరీ ముఖ్యంగా, ఇది వారికి సామాజిక, భావోద్వేగ అభిజ్ఞా నైపుణ్యాలను పొందడంలో సహాయపడుతుందని కలెక్టర్ తెలిపారు.

యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపుల ప్రయోజనాలు:

1. జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది
2. స్వాతంత్ర్య వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహిస్తుంది
3. ఆడటానికి సమయం ఇస్తుంది
4. టీచర్స్ టీమ్ వర్క్
5. స్థితిస్థాపకతను బోధిస్తుంది
6. ప్రకృతితో సంబంధాన్ని ప్రోత్సహిస్తుంది
7. ఆత్మగౌరవాన్ని పెంచుతుంది
8. ఆరోగ్యకరమైన జీవనానికి మద్దతు ఇస్తుంది
9. స్నేహాలను పెంపొందిస్తుంది.
10. తేడాలను గౌరవించడం పిల్లలకు నేర్పుతుంది
11. పిల్లలను మేధో నిమగ్నమై ఉంచుతుంది
12. గాడ్జెట్‌లకు దూరంగా ఉండండి

ఆదిలాబాద్ జిల్లాకు ప్రతిపాదన

ఆదిలాబాద్‌లో ప్రస్తుతం ఉన్న 30 ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న చిన్నారుల కోసం వేసవి శిబిరాలు నిర్వహించాలని యోచిస్తోంది.

ఉన్నత పాఠశాలల ఎంపికకు కారణం:

1. ఉపాధ్యాయుల లభ్యత

అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు రుసుము వసూలు చేయడం, ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్టడీ సర్టిఫికేట్లు జారీ చేయడం మొదలైన వాటికి సంబంధించిన పనులను చూసేందుకు అన్ని ఉన్నత పాఠశాల లు మరియు పరీక్షా శాఖను చూసే ఒక ఉపాధ్యాయుడు ఫలితాలు వెల్లడైన తర్వాత వేసవిలో తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలి.

2. పిల్లల భద్రత

6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న పిల్లలు పెద్దవారైనందున, వారు ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం తక్కువ మరియు అందువల్ల ప్రాథమిక తరగతులతో పోల్చితే తక్కువ ప్రమాదం ఉంటుంది, ఇక్కడ పిల్లలు వేడి వేసవిలో శిబిరంలో గంటలను నిర్వహించలేరు.

3. సంతృప్త మోడ్

మొత్తం 30 ఉన్నత పాఠశాలల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌ని నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాము, ఇక్కడ మొత్తం జిల్లా కవర్ చేయబడుతుంది అది సంతృప్త మోడ్‌లో ఉంటుందని డీఈఓ తెలిపారు.

కార్యాచరణ ప్రణాళిక

మొత్తం ఉన్నత పాఠశాలలు (ప్రభుత్వ నిర్వహణ): 30

ఈ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న మొత్తం విద్యార్థులు: 3000

ప్రతిపాదిత షెడ్యూల్: మే 5 నుండి మే 20 వరకు (15 రోజులు)

లక్ష్య సమూహం: 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు (ఆసక్తి ఉన్న విద్యార్థులు)

పర్యవేక్షణ: ఉన్నత పాఠశాల మరియు ఒక సీనియర్ ఉపాధ్యాయుడు

సమయాలు: ప్రతి రోజు 7.00 నుండి 10.00 / 8.00 నుండి 11.00 వరకు

ఆపరేటింగ్ విధానం

అన్ని హైస్కూల్ లు మరియు పరీక్షా బ్రాంచ్‌ను చూసే ఒక సీనియర్ ఉపాధ్యాయుడు పై కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలి.

కనీస గౌరవ వేతనం 3000తో సహాయంతో బలం ఆధారంగా ఒక వాలంటీర్‌ని నియమిస్తారు.

ముఖ్యమైన ఫోటోలు మరియు ప్రెస్ క్లిప్పింగ్‌లతో సహా రోజువారీ కార్యకలాపాలపె ద్వారా డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలి.వేసవి శిబిరానికి హాజరయ్యే విద్యార్థులందరికీ ఎండీఎం అందించాలన్నారు. రోజువారీ హాజరును ప్రత్యేక హాజరు రిజిస్టర్ ద్వారా క్యాప్చర్ చేయాలి వేసవి శిబిరంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పాఠశాలను పరిశుభ్రమైన సురక్షితమైన వాతావరణంతో ఉంచాలని పేర్కొన్నారు.

# పట్టణంలోని కే ఆర్ కే కాలని, రామ్ నగర్, భాగ్యనగర్ మున్సిపల్ పరిధిలో గల ఇందిరమ్మ ఇళ్లలబ్దిదారుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల మేరకు విస్తృతంగా ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను, చెక్ లిస్ట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా KRK కాలనిలో 60 సంవత్సరాలు గల సలీమ బేగం, షేఖ్ పర్వీన్ ,RCC, ఖాన్ చోటిభి స్థలం సరిగా లేకపోవడం , అలాగే రాం నగర్, భాగ్యనగర్ లలో ఇంటింటికీ వెళ్లి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన ప్రాథమిక జాబితాలులో ఉన్న పేర్లను మరోసారి వెరిఫికేషన్ చేయాలని . అన్ని కోణాల్లో పరిశీలిం,చి లబ్ధిదారుల జాబితాలను తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతకుముందు గూగుల్ మీట్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్షించి ఈ సందర్భంగా మొత్తం అప్లికేషన్ల ధృవీకరణ 6886 పూర్తయిందన్నారు ఇందిరమ్మ ఇండ్లు 6685 మంజూరు కోసం కలెక్టర్ లాగిన్‌కి పంపబడిన మొత్తం దరఖాస్తులు మొత్తం అప్లికేషన్‌లు Mc mpdos 521కి మార్చబడ్డాయి. 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నట్లు చూపుతోందని, సీఈఓ తెలిపారు. డూప్లికేట్ రేషన్ కార్డ్/ఆధార్ కార్డ్ రూఫ్‌ను Rcc స్లాబ్‌గా చూపిస్తూ, పైన పేర్కొన్న దరఖాస్తులను కుటుంబంతో కలిసి 60 ఏళ్లు పైబడి ఉన్నట్లయితే వాటిని ధృవీకరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇలాంటి వాటిని ఇళ్ల మంజూరుకు పరిగణించవచ్చునని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు. వారు అర్హులని గుర్తిస్తే ప్రతిపాదనల్లో చేర్చాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, మున్సిపల్ సిబ్బంది, వీఆర్వో, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# రాజీవ్ యువ వికాసం అమలుపై బ్యాంకర్ల సమావేశాలు

భువనగిరి :అమృత్ తెలంగాణ: రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక మరియు బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాలు నిర్వహించగా, పథకం జిల్లా సమన్వయకర్త నాగిరెడ్డి హాజరై, మాట్లాడారు. పథకం మార్గదర్శకాలను వివరించి, ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు , బ్యాంక్ మేనేజర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో యం.పి.డీ.ఓ.లు , మున్సిపల్ కమీషనర్లు డెస్క్ వెరిఫికేషన్ పూర్తి చేసి వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు. మే 10వ తేదీ నాటికి తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యామ్ సుందర్ బ్యాంకులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పని చేసి, బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలన చేసి, దినసరి పరిశీలన పురోగతిని ఎంపీడీవోల ద్వారా ప్రధాన కార్యాలయానికి అందించాలని ఆదేశించారు

## మరణించిన గ్రామపంచాయితీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్ కు వినతి పత్రం ఇచ్చిన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న





మీడియాతో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఇటీవలి కాలంలో జీతాలు రాక కొందరు మనస్థాపానికి చెంది ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు , గత వారంరోజుల క్రితం విధినిర్వహణలో ప్రమాధ వష్యత్తు గజకంటి ప్రభాకర్ మృతి చెందిన విషయాన్నీ తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్ గారీ దృష్టికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్ నతీసుకెళ్లారు . రాష్ట్ర వ్యాపితంగా మరణించిన గ్రామపంచాయితీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులతో ప్రజాపాలన భవన్ ముందు ధర్నా నిర్వహించారు . జిల్లా నుండీ మరణించిన వారి కుటుంబ సభ్యులు సీఐటీయూ నాయకులు హాజరయ్యారు . ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు 50లక్షల నష్టపరిహారం ,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం , మూడు ఎకరాల భూమి ప్రజల your hv c ఇవ్వాలని కోరారు . సమస్యను ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లి న్యాయం జరిగే విదంగా చూస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, కార్మికుల కుటుంబ సభ్యులు నా కిష్టన్న భానుప్రియ లింగన్న,వరుణ, సుజాత దేవత సిద్ధార్థ రాజు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కుల కోసం పోరాడాలి..




సిరిసిల్ల : అమృత్ తెలంగాణ:కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితమై పోరాడాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ లోని కార్మిక భవనంలో సీపీఐ పట్టణ మహాసభలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రమకు తగిన ఫలితం దక్కాలని 1885లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు ఐక్యం గా పోరాటం చేశారన్నారు. ఈ పోరాటంలో ఏడుగురు కార్మికులు మరణించారని, వారి పోరాటం నుండి పుట్టింది ఎర్రజెండా అని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం లేకపోతే నైజాం గద్దె దిగే వాడే కాదని, అలాంటి పోరాటంలో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి ఉండడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రజల బతుకులు మారడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11ఏండ్లు గడుస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ని పెంచి పోషిస్తూ హిందూ దేశమని ముద్ర వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చేందుకు బిజెపి ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని, వారిపై దాడులు అరికట్టాలన్నారు. ప్రహల్గాం ఘటన కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే జరిగిందని, దీనికి బాధ్యత వహించాలన్నారు. ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, కార్యవర్గ సభ్యులు కడారి రాములు,మీసం లక్ష్మణ్, అనసూర్య, కుర్ర రాకేష్, కేవి అనసూయ, అజ్జ వేణు, మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధికి కార్యాచరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకం పై ఆయా శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఎకానమిక్ సపోర్ట్ స్కీమ్‌లను సమర్థవంతంగా అమలు చేయాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి ఈ నెల 20 తేదీలోగా జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ఉన్న యూనిట్లను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనకు బ్యాంకులు వేగంగా స్పందించాలని, రోజువారి నివేదికలు అందించాలని స్పష్టం చేశారు.

అన్ని శాఖల మధ్య సమన్వయం ద్వారా లక్ష్యాలను సాధించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనంతరం మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు, ఇప్పటి వరకు వాటి పరిశీలన స్థితి, బ్యాంకులవారీగా టార్గెట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎల్.డి.ఎం రాంగోపాల్, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు. ఎంపిడిఓలు, వివిధ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మిత్రుడికి 2009 ఫౌండేషన్ సాయం..



వెల్గటూర్:అమృత్ తెలంగాణ: స్నేహబంధం కాలానుగుణంగా మారదు. కాలాన్ని మించి నిలిచే బంధమని వెల్గటూరులోని జెడ్పీ ఎచ్ హై స్కూల్ 2009వ బ్యాచ్ విద్యార్థులు మరోసారి రుజువు చేశారు. అదే తరగతిలో చదువుకున్న ఒక మిత్రుని తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, 9వ రోజు కర్మ కార్యక్రమానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మానవీయతను చాటిచెప్పారు. ఎస్ఎస్సి 2009 ఫౌండేషన్ ద్వారా స్నేహితులు కలిసి రూ.15,900 సేకరించి బాధిత మిత్రునికి అందజేశారు. దీనివల్ల ఆ కుటుంబానికి ఓదార్పుగా నిలిచింది. గమనించాల్సి విషయం ఏంటంటే.. ఈ ఫౌండేషన్ ఆవిర్భవించినదీ గత సంవత్సరం. 2023 మే 28న జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో అదే వేదికపై తరగతిలోని విద్యార్థులు 'ఎస్ఎస్సి 2009 ఫౌండేషన్'ను స్థాపించారు. అప్పటి నుండి ఈ సంస్థ బాచ్‌లోని మిత్రులకు ఏ ఆపద వచ్చినా 'మనలో ఒకరికైతే అందరికీ' అన్న నినాదంతో ఆర్థికంగా అండగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పేర్కొంటూ స్నేహం అంటే కలిసి చదువుకున్న రోజులకే పరిమితం కాదు. జీవితంతా నిలిచే అనుబంధం. ఆపదలో మిత్రుని వెన్నుగా ఉండగలగడం మాకు గర్వంగా ఉంది అని తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసిస్తూ.. ఈ తరం విద్యార్థులకు మాత్రమే కాదు.. రాబోయే తరం యువతకు ఇది మార్గదర్శకంగా నిలుస్తుంది అని అభినందించారు.

## వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.

## ధర్మారం, లక్ష్మణచందా, రాచాపూర్, వడ్యాలలో మౌలిక సదుపాయాల పరిశీలన.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులను అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ మంగళవారం పరిశీలించారు. లక్ష్మణచందా మండలంలోని ధర్మారం, లక్ష్మణచందా, రాచాపూర్, వడ్యాల గ్రామాలలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వరి కొనుగోలు చేయాలన్నారు. నిర్దేశిత తేమ శాతం వచ్చిన తరువాత మాత్రమే తూకం చేయాలని, ఒక్క గ్రాము కూడా అధికంగా తూకం చేయొద్దని అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రైతులకు టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి సరైన రికార్డు సిద్ధంచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఏసీపీ నారాయణ బదిలీ ..



కంఠేశ్వర్ : అమృత్ తెలంగాణ: నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ బదిలీ అయ్యారు. డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా నిజామాబాద్ ట్రాఫిక్ విభాగం నూతన ఏసీపీగా సీటీసీలో ఉన్న మస్తాన్ అలీకి లుక్ ఆఫ్ బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. ఏసీపీ నారాయణ బదిలీ అంశం నిజామాబాద్ కమిషనరేట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆయనపై పలు అవినీతి ఆరోపణలున్నాయి. దీంతో పాటు ట్రాఫిక్ విభాగంలో పనిచేసే ఓ మహిళా కానిస్టేబుల్ సైతం ఏసీపీ తీరుపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. విచారణ జరిపిన అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో ఏసీపీ నారాయణను డీజీపీ కార్యాలయనికి అటాచ్ చేశారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : తానూర్ మండలంలోని బోసి గ్రామంలో బాల్యవివాహం జరగబోతున్న సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ శాఖ అధికారులు సకాలంలో స్పందించి వివాహాన్ని అడ్డుకున్నారు. బోసి గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్టు సమాచారం అందడంతో బాలల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ముథోల్ సీఐ మల్లేష్, ఎస్సై, సీడిపిఒ సరోజినీ, ఏసీడిపిఒ నాగలక్ష్మి, బాల పరిరక్షణ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు అక్కడికి చేరుకొని వివాహాన్ని నిలిపివేశారు. ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాల్యవివాహం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం ఇద్దరు కుటుంబాల నుంచి కూతురు మేజర్ అయ్యే వరకు వివాహం జరిపించబోమని హామీ పత్రాలు రాసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన స్థానికులు, బాలిక భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం



రామారెడ్డి : అమృత్ తెలంగాణ: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 596 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన నిమ్మ అంచితను మంగళవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పలువురితో కలిసి కామారెడ్డిలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాసస్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మంచి చదువులు చదివి, ఉన్నత స్థానంలో స్థిరపడాలని, తల్లిదండ్రులకు, గురువులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గీ రెడ్డి మహేందర్ రెడ్డి, నరాల శ్రీనివాస్ రెడ్డి, రగోతం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం

పాలకుర్తి/పర్వతగిరి : అమృత్ తెలంగాణ:ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతన్నకు అడుగడుగునా పాట్లు తప్పడం లేదు. దీనికి తోడు అకాల వర్షాలు, ఈదురుగాలుల బీభత్సంతో రైతులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సోమవారం ఈదురుగాలులు, వడగండ్లు బీభత్సం సృష్టించాయి. దాంతో పాలకుర్తి మండలంలో మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని 85 ఎకరాల్లో మామిడి పంట నేలరాలింది. పాలకుర్తితో పాటు పలు గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. అకాల వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులకు ఇబ్బందులు తప్పలేదు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తడవడంతో వాటిని ఆరపెట్టేందుకు రైతులకు ఇబ్బందిగా మారింది.

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం పోసి నెల రోజులు దాటినా కాంటాలు కావడం లేదని, మరో 20 రోజుల్లో వరి నారు పోసుకునే సమయం వస్తుందని, నేటికీ కాంటాలు కాకపోతే ఎలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వడ్లు మూడుసార్లు తడిసినా వాటి రక్షణకు కనీసం టార్పలిన్లు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 15000 బస్తాల ధాన్యం నిల్వ ఉన్నాయని, వాటిలో కాంటాలు జరిగిన 5000 బస్తాలు కూడా ఉన్నాయని, అవన్నీ తడిసిముద్దయ్యాయని వాపోతున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. ధాన్యం రాసులపై తాడిపత్రిలు కప్పి కాపాడేందుకు రైతులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పర్వతగిరి మండలంలో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. బలమైన గాలులకు చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్న సమయంలో ఈ అకాల వర్షం, గాలులు బీభత్సం సృష్టించడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే



స్పందించి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

పట్టాలు సరఫరా చేయాలి : నీలిమ, మహిళా రైతు, తొర్రూరు

ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి 20 రోజులు అవుతుంది. పట్టాలు ఇవ్వలేదు, అడిగితే లేవని చెప్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు ధాన్యం తడిచింది. నెల్లికుదురు నుంచి ధాన్యం తీసుకొచ్చి తొర్రూరు గోదాముల్లో చేరుస్తున్నారు. కానీ తొర్రూరు రైతులకు గోదాములు ఇవ్వడం లేదు. కాంటాలు జరిగినప్పటికీ మిల్లులకు తరలించకపోవడంతో ఆ ధాన్యం కూడా తడిసిపోయింది.

త్వరగా కాంటాలు నిర్వహించాలి : చామకూరి ఐలయ్య, రైతు, తొర్రూరు

స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పీఏసీఎస్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి 1200 బస్తాల ధాన్యం తెచ్చి నెల రోజుల వుతుంది. ఇప్పటికే రెండుసార్లు ధాన్యం తడిచింది. మొత్తం సెంటర్‌లో రాత్రి కురిసిన వానకి 5000 బస్తాలు తడిసి ముద్దయినాయి. పట్టించుకునే వాడు లేడు.

# కోరట్ పల్లి గ్రామ అభివృద్ధికి కృషిచేస్తా: ఎమ్మెల్యే

డిచ్ పల్లి: అమృత్ తెలంగాణ: మండలంలోని కోరట్ పల్లి గ్రామ అభివృద్ధి కి నీదులను కేటాయించి అబివృద్ధి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ జాహుర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అద్వర్యంలో విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను కలిసి శాలువాతో సత్కరించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో నేలకోని ఉన్న సమస్యలను వివరిస్తూ నీదులను మంజూరు చేయాలని విన్నవించారు. గ్రామబివృద్ధి కోసం ఇంతకు ముందు కూడా నీదులను మంజూరు చేశానని, ఇకముందు కూడా




ప్రత్యేక దృష్టి తో మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. హైమస్ లైట్లు,స్మషన వాటికి వద్ద నీటి కుండిలను ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే వివరించారు. తమ సమస్యల్ని విని సానుకూలంగా స్పందించడంతో వీటికి సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కలిసిన వారిలో విడిసి సభ్యులు ప్రమోద్, గంగాధర్, అజీం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గంగాధర్, మోహన్, ప్రభాకర్ తోపాటు ఉన్నారు.

# వరిధాన్యం కాంటాలను త్వరగతిన పూర్తి చేయాలి




రాయపర్తి:అమృత్ తెలంగాణ: వర్ష భావం వాతావరణం ఏర్పడుతున్నందున వరి ధాన్యం కాంటాలను త్వరగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి, పీఏస్సీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కాంటాలైన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి నిలువ చేసిన సమయంలో వర్షాలు పడడం బాధాకరమన్నారు. రైతులు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు టోకెన్ ప్రకారం త్వరగా కాంటాలు పెట్టి పూర్తి చేయాలన్నారు. రైతులు ధాన్యం రాసులు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమెతో పాటు డిసిఓ నీరజ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, తహశీల్దార్ శ్రీనివాస్, పీఏస్సీఎస్ చైర్మెన్ రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారిని దిగ్బంధించిన మొక్కజొన్నరైతులు

వాజేడు :అమృత్ తెలంగాణ: మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు, మొక్కజొన్న కంపెనీలు ప్రకటించిన పంట నష్టపరిహారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ములుగు జిల్లా వాజేడు మండలం పూసూరు బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై వాజేడు, వెంకటాపురం మండలాల మొక్కజొన్న రైతులు సుమారు 500మంది రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బండారి కుమార్, వాజేడు ఎస్ఐ రాజ్‌కుమార్ వచ్చి రైతులను సముదాయించే ప్రయత్నం చేయగా వినలేదు. దాంతో పై అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించగా స్పందించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అధికారులు, రైతు నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. బుధవారం తానే స్వయంగా వచ్చి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని, వ్యవసాయ శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి మాట్లాడుతూ.. మూడు నెలలుగా మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు మొక్కజొన్న కంపెనీలు నష్టపరిహారం ప్రకటించిన డబ్బులను, రైతులకు చెల్లించకుండా ఆర్గనైజర్లు, పెట్టుబడుల పేరుతో డబ్బులు తగ్గించి ఇస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వాపోయారు. వారికి అధికార, ప్రతిపక్ష పార్టీల మంత్రులు, ఎమ్మెల్యేల అండదండలు ఉండటంతో మొక్కజొన్న పంట నష్ట పరిహారం చెల్లింపులు పూర్తిస్థాయిలో జరగడం లేదని తెలిపారు. రైతులకు జిల్లా కలెక్టర్‌కు మధ్య పంట నష్ట పరిహారం చెల్లింపుల



విషయంలో జరిగిన చర్చల్లో ఆర్గనైజర్లు కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్న విషయం బయట పడిందని అన్నారు. ఆర్గనైజర్లపై సంబంధిత శాఖ మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని మొక్క జొన్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులందరిని ఏకం చేసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు పాయం రాంబాబు, ప్రవీణ్ పూనం ప్రతాప్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత ..

యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం మంగళవారం కాదురి మల్లేశం ఇటీవల పరమపదించారు. వారి కుటుంబానికి యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి అశోక్ ఆధ్వర్యంలో మదర్ డైరీ డైరెక్టర్ పుప్పాల నరసింహులు మదర్ డైరీ పాలక సంఘం తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కాదూరి భానుచందర్, శ్రీకాంత్, కాదూరి వెంకటేష్, బండి రాములు, బండి బాలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రెడిషనల్ గాళ్ ఐశ్వర్య లక్ష్మి నయా లుక్....



తెలుగు తమిళ మలయాళ పరిశ్రమల్లో వరుస చిత్రాల్లో నటిస్తోంది ఐశ్వర్య లక్ష్మి. నటిగా ఇప్పటికే తనదైన మార్క్ విలక్షణ నటనతో అలరించిన ఈ బ్యూటీ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. ఇటీవలే గ్రేట్ వెటరన్ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ -1 (పీఎస్ 1)లో అద్భుత పాత్రతో ఆకట్టుకుంది. కార్తీతో లక్ష్మి రొమాన్స్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ భామ మమ్ముట్టి- దుల్కార్ సల్మాన్ లాంటి టాప్ స్టార్లు నటిస్తున్న మలయాళ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు ఐశ్వర్య లక్ష్మి నటించిన తదుపరి చిత్రం కుమారి ఈ శుక్రవారం థియేటర్లలోకి విడుదలై ఆకట్టుకుంది. అలాగే ఐశ్వర్య లక్ష్మి- నవీన్ చంద్ర- కార్తీక్ సుబ్బరాజ్ -చారుకేష్ శేఖర్ వారి తెలుగు చిత్రం అమ్ము ఓ ప్రయోగం. ఇది గృహహింస బాధితురాలి వెతలపై సినిమా. అమెజాన్ ప్రైమ్ వీడియో మొదటి తెలుగు ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ అయిన అమ్ము తో తెలుగులో అడుగు పెట్టింది. ఐశ్వర్య తన భర్త (నవీన్ చంద్ర) నుండి గృహహింసను ఎదుర్కొంటున్న మహిళగా నటించింది. ఒక పోలీసు నేరస్థుడు అయినప్పుడు అమ్ము ఎక్కడికి వెళుతుంది? అక్టోబర్ 19 నుంచి ఈ సిరీస్ ఓటీటీలో ప్రసారం అవుతోంది. దర్శకనిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ ఈ క్రియేటివ్ స్టోరీతో నిర్మాతగా మారారు. ఈ చిత్రానికి అతని అసోసియేట్ చారుకేష్ శేఖర్ దర్శకత్వం వహించారు. ఇక సోషల్ మీడియాల్లోను ఐశ్వర్య లక్ష్మి జోరుగానే ఉంది. అయితే ఇక్కడ ఇతర నాయికలతో పోలిస్తే ఎంతో ట్రెడిషనల్ అవతార్ లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఐషూ ఎంచుకున్న వైట్ అండ్ వైట్ డ్రెస్ దానికి కాంబినేషన్ గా పచ్చలు పొదిగిన ముత్యాల హారంతో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. నటనలో మేటి అని నిరూపిస్తున్న ఈ బ్యూటీ మునుముందు టాలీవుడ్ లో మరింతగా మెరుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లెటజ్ వెయిట్ అండ్ సీ..

# మందాకినీపై కేసు వేయాలట..

నటి డిమాండ్ ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. 90లలో హిందీ చిత్రసీమతో పాటు తెలుగు, తమిళ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చిత్రంలో మందాకిని నటన, గ్లామర్ షోని తెలుగు ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోలేరు. గ్లామర్ ఎలివేషన్ కి హద్దులు నిర్దేశించిన రోజుల్లోనే మందాకిని అందాల ఆరబోతతో యువతరాన్ని వెర్రెత్తించింది. అయితే ఇప్పుడు ఈ నటిని అరెస్ట్ చేయాలని కోరుతోంది మోడ్రన్ డే నటి గెహనా వశిష్ఠ్. ఇటీవల ఓటీటీ షోలో అసభ్యత కారణంగా మహిళా కమీషన్ ఆగ్రహానికి గురైన తన టీమ్ కి మద్ధతుగా నిలుస్తూ గెహనా వశిష్ఠ్ చేసిన కామెంట్లు ఇప్పుడు చర్చగా మారాయి. హౌస్ అరెస్ట్ షో అనభ్యత, అశ్లీల భంగిమల కారణంగా.. హోస్ట్ అజాజ్ ఖాన్, ఉలు యాప్ సీఈవోలకు మహిళా కమీషన్ సమన్లు పంపడంతో ఇది చర్చగా



మారింది. ఈ సందర్భంగా హౌస్ అరెస్ట్ నటి గెహనా వశిష్ఠ్ మాట్లాడుతూ... సినిమాల్లో రెచ్చిపోయి కనిపించే ప్రియాంక చోప్రా, రాధికా ఆప్టే, రణ్ వీర్ సింగ్ లపైనా కేసులు నమోదు చేయాలని, హద్దులు చెరిపేసిన శృంలిగార సన్నివేశాల్లో నటించిన నాటి మేటి నటి మందాకినిపైనా ఆరోపణలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారంతా గ్లామర్ షో చేసారు. కానీ వారిపై ఎందుకు మీరంతా ఆరోపించలేదు? అని కూడా నిలదీసారు గెహనా. లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్న వారిని కూడా సమానంగా ట్రీట్ చేయాలి కదా? అని అడిగారు. నీలిచిత్రాలు చూసేవారిపై ఎందుకు చర్యలు తీసుకోరు? డిజిటల్ రంగంలో సెన్సార్ షిప్ ఎందుకు లేదు? అని కూడా ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్ ప్రచార వీడియోలో అసభ్యత కారణంగా ఈ వివాదం మొదలైంది. ఈ వివాదంపై నటి గెహనా వశిష్ఠ్ తనదైన శైలిలో స్పందించింది. మేటి కథానాయిక మందాకిని 1980లలో పాపులర్ నటి. దశాబ్దం పాటు అగ్ర కథానాయికగా కొనసాగింది. కానీ వ్యక్తిగత జీవితంలో గ్యాంగ్ స్టర్ దావూద్ ఇబ్రహీంతో ముడిపెడుతూ కథనాలు రావడంతో కెరీర్ నాశనం అయింది. 2006లో తన 82 వయసులో మందాకిని మరణించారు.

# మన సూపర్ హీరోల్ని చూసి విజిల్స్ వేస్తాను: నాగార్జున

ఒక వ్యక్తి తన పిడికిలిని పైకి ఎత్తితే 20 మంది పడిపోతారు.. అది అసాధారణంగా కనిపిస్తుంది! అని మీరు అనవచ్చు. ఈ సౌత్ సినిమాలన్నీ బాక్సాఫీస్ రికార్డులను సృష్టించాయి. నటీనటులు సాంకేతిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా ఈ సినిమాలన్నీ మాతృభాషలో కంటే హిందీ బెల్ట్ లో భారీ వసూళ్లను సాధించాయి. తాజాగా వేవ్స్ 2025 సమ్మిట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. తాను థియేటర్లలో ఇలాంటి సినిమాలు, పాత్రలను చూసేందుకు ఇష్టపడతానని అన్నారు. సినిమాలు రెండూ తెలుగులో కంటే ఉత్తరాదిలో ఎక్కువ డబ్బు సంపాదించాయి. పుష్ప లాంటి కథలను మనం ఇంతకు ముందు తెలుగులో



చూశాము. కానీ పుష్ప సినిమాలో లార్జర్ దేన్ లైఫ్ హీరో కనిపించాడు. ఉత్తరాదిలో – బీహార్, యుపి, పంజాబ్ ప్రజలు పుష్పరాజ్ .. కెజిఎఫ్ రాకీభాయ్ .. బాహుబలి వంటి లార్జర్ దేన్ లైఫ్ హీరోలను చూడాలనుకున్నారు. భారతీయ ప్రజలు ఒత్తిళ్లను అధిగమించేందుకు సినిమా తెరలపై మాయాజాలాన్ని చూడాలనుకుంటున్నారు. లార్జర్ దేన్ లైఫ్ పాత్రలతో పాటు మంచి కథను జోడించి సినిమాలు తీస్తే బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించడం సాధ్యమేనని నాగ్ అన్నారు.




# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com